భూమిపూజ 2-5-2016



నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

శనివారం SATURDAY 21.6.2025 | సంపుటి (Volume): 15 సంచిక (Issue): 16 | హైదరాబాద్ HYDERABA | పేజీలు: 4 Pages: 4

ప్రత్యేక అనుబంధం

తొలి దశ ప్రారంభం 21-06-2019









శ్రీ కాళేశ్వర పాదమున్ దడిపి లక్ష్మీభారతీ పార్వతీ
ప్రాకట్యంపు బరాజులన్ గదలి, ఎల్లంపల్లి మేడారపున్
వాక ల్దాకుచు పొంగి, రామడుగు పంపౌజున్ కళన్నింపి, వా
ణీ కారుణ్యము వోలె పారి, మరి మానేరున్ భళీ చేరి, బ
ల్వీకన్ మల్లన సాగరమ్ము గనుచున్ శ్రీ కొండ పోచమ్మ గొ
ప్పా కొప్పంది, సుచంద్ర శేఖర ధరా పర్వము గల్పించె, గో
దా కూలంకష పెక్కుభంగులు ప్రభుత్వ శ్రీల అభ్యున్నతుల్

-డాక్టర్ జీఎం రామశర్మ (శతావధాని)

తెలంగాణ గంగావతరణం

నేడే కాళేశ్వరం 6వ వార్షికోత్సవం

మూడున్నరేండ్ల వ్యవధిలోనే సాకారమైన ఇంజినీరింగ్ అద్భుతం

కాళేశ్వరంతో రాష్ట్ర సాగు చిత్రం మార్చిన జలప్రదాత కేసీఆర్

పల్లె పల్లెకూ జలసత్వాలు.. ప్రతి చేనుకూ పారిన సంక్షేమ ధారలు

ఒక సంకల్పం.. ఒక పూనిక.. ఒక తాత్వికత.. అన్నీ కలగలిస్తే అది కాళేశ్వరం. ఒక ఆర్తి, ఒక ఆశ, ఒక స్వప్నం.. అనే వాటికి రూప మొస్తే అది కాళేశ్వరం. నీటికోసం తండ్లాడిన తెలంగాణకు, ఆ నీరు లేక పేదరికంలో మగ్గిన తెలంగాణకు.. కేసీఆర్ అనే రూపంలో కాలమిచ్చిన పరిష్కారం కాళేశ్వరం అనే గంగావతరణం! తెలంగాణ అడుగడుగూ తడిమి చూసిన నేత, తపన ఉన్న నేత కేసీఆర్. సమస్య ఏమిటో విరుగుడు ఏమిటో తెలిసిన నేత కేసీఆర్. ఆయన జరిపిన అనేక గంటల మేధో యజ్ఞంనుంచి ఆవిర్భవించిన అమృతభాండం కాళేశ్వరం!

కేసీఆర్ అపరభగీరథుడై తలపెట్టిన ఈ తపస్సుకు ఎన్ని ఆటంకాలు? ఎన్ని నీలాపనిందలు? ఎన్ని కుట్రలు? రైతులను రెచ్చగొట్టారు! ఆందోళనలు చేయించారు! చచ్చిన వారి పేర్లతో కేసులు వేయించారు! కోర్టుల చుట్టూ తిప్పించారు! కేంద్ర సంస్థలపై ఒత్తిడి తెచ్చారు! సంకల్పం గొప్పదైతే తలపెట్టిన కార్యానికి విఘ్నం ఉండదు. అదే కాళేశ్వరం విషయంలో నిజమైంది. ప్రాజెక్టులంటే దశాబ్దాల కాలహరణం అనే అనుభవం ఉన్నచోట.. ఆగమేఘాల మీద ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేసుకోగా లిప్టులనుంచి గోదావరి నీరు ఎగజిమ్మిన సుందర, సుజల స్వప్నాన్ని తెలంగాణ కండ్లనిండా.. కరువుతీరా వీక్షించింది. నెర్రెలు వారిన భూములు హరిత వనాలుగా మారిపోతున్న అద్భుతం అనుభవంలోకి వచ్చింది. జిల్లా తర్వాత జిల్లా.. రిజర్వాయర్ తర్వాత రిజర్వాయర్.. ఒక్కొక్కటీ నిండుతూ ఉంటే ; ఎగిసిపడే గోదావరి జలహోరులో రైతాంగం బంగారు భవితను చూసుకుంది.

70 ఏండ్లపాటు రైతును రాచిరంపాన పెట్టిన వాళ్లు, ఇండ్ల తలుపులు పీక్కు పోయిన వాళ్లు, పురుగుల మందుల బలవన్మరణాల పాలు చేసిన వాళ్లు..దశాబ్దాల పాటు ప్రాజెక్టులు పూర్తి చేయలేని వాళ్లు.. కండ్లముందే ఆగమేఘాల మీద కాళేశ్వరం కడితే హర్షిస్తారా? భరిస్తారా? ఒక్కో లిఫ్టు నుంచి నీళ్లు ఎగజిమ్ముతుంటే గుండెలు జారిపోయి, తమకిక భవిష్యత్తు ఉండదని వెయ్యి గొంతుకలేసుకొని, లక్ష అబద్ధాలు కల్పించి విషప్రచారాలు చేశారు. నీలాపనిందలు వేశారు. ఇంజినీరింగ్ తప్పిదమన్నారు. కమీషన్లు అన్నారు. ఖర్చు పెరిగిందన్నారు. ప్రాజెక్టు వృథా అన్నారు. ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేశారు. కానీ కాలం.. అన్నింటికీ సమాధానం చెప్తుంది. అడ్డంకులన్నీ తాత్కాలికమే. ఆకాశంలో కమ్ముకున్న మబ్బులు చెదిరిపోయినట్టు విషప్రచారాలన్నీ పటాపంచలై కాలపరీక్షలో కాళేశ్వరం గెలిచి నిలుస్తుంది. తెలంగాణ జీవధారగా శాశ్వతంగా నిలిచి ఉంటుంది. ఎందుకంటే.. కేసీఆర్ సంకల్పంలో ఆ బలం ఉంది! తెలంగాణ జాతకంలో ఆ యోగం ఉంది!!

నేటితో కాళేశ్వర జలభాండానికి ఆరేండ్లు పూర్తి.
తెలంగాణ జనావళికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

కాళేశ్వరం ఓ అద్భుతం

సమయంతో పోటీపడి నిర్మాణం.. నదినే ఎత్తిపోసిన జలయజ్ఞం.. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం.. 'లిఫ్టింగ్ ఏ రివర్'

- డిస్కవరీ చానల్ (5.06.2021)

కాళేశ్వరం ఓ అద్భుత ఇంజినీరింగ్ సాహసం. అమెరికాలోని కొలరాడో ఎత్తిపోతల ప్రాజెక్టు, ఈజిప్టు గ్రేట్ మ్యాన్‌మేడ్ రివర్ ప్రాజెక్టులను తలదన్నేలా దీన్ని నిర్మించారు

–గ్రోక్ (06.06.2025)

మా గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ప్రాజెక్టు పనులకు నిధులను సమర్థవంతంగా ఖర్చు చేసిన కాళేశ్వరం కార్పొరేషన్‌కు 'ఏ' గ్రేడ్.

- రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (10.01.2022)

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరాన్ని తెలంగాణలో నిర్మించారు. దీనివల్ల కొన్ని వేల ఎకరాల్లో సాగు జరుగుతున్నది. వరి సాగులో తెలంగాణ ఎంతో పురోభివృద్ధి సాధించింది.

- సుప్రీంకోర్టు (21.05.2025)

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుల్లో కొత్త ఆశలను రేకెత్తించింది. కరువు నేలలను సస్యశ్యామలం చేసింది.

- బీబీసీ 25.03.2020)



కాళేశ్వరం ప్రాజెక్టుతో వరి సాగు పెరిగిపోవడంతో పంట సాగును ఆపేయాలని ప్రభుత్వమే రైతులపై ఒత్తిడి తీసుకొచ్చే పరిస్థితి వచ్చింది. ఇది ఓ రికార్డు.

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ (09.10.2021)

ఇంజినీరింగ్ కౌశలానికి కాళేశ్వరం నిర్మాణం ఓ శాశ్వత చిహ్నం.


- అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (23.05.2023)

నేను మీ కాళేశ్వర గోదావరిని..

త్రిగుళ్ల నాగరాజు

నేను మీ జల తరంగిణిని! కాళేశ్వర గంగని!! దశాబ్దాలపాటు తెలంగాణ కన్నీళ్లను కలుపుకొని కడలి కౌగిట కరిగిపోయిన మీ తల్లి గోదావరిని! నా ముద్దుబిడ్డ, మన తెలంగాణ సాధకుడు కేసీఆర్.. నా దిశను దిద్దిన సందర్భం వచ్చినప్పుడు నేనెంత సంబురపడ్డానో తెలుసా! అదే మీ దశను మార్చేస్తుందని ఆయన కొబ్బరికాయ కొట్టినప్పుడే గోదారంత పొంగిపోయాను.

నా ప్రస్థానం గురించి కేసీఆర్‌కు బాగా తెలుసు. ఎక్కడ ఈ రాష్ట్రంలోకి ప్రవేశిస్తానో బాగా తెలుసు. ఇక్కడికి వచ్చేసరికి నేనెంత చిక్కపోతానో కూడా నాకన్నా కేసీఆర్‌కే బాగా ఎరుక. తెలంగాణలో ఏ మూల పడిన చినుకు ఏ డొంకలోకి దొర్లుతుందో ఈ ఉద్యమకారుడికి తెలిసినంతగా ఎవరికీ తెలియదేమో! ఏ కాల్వ ఎంత ప్రవాహంతో నన్ను చేరుకుంటుందో లెక్కలు కూడా ఆయన మునివేళ్లమీద ఉంటాయి. అసెంబ్లీలో మీరూ చూశారుగా! మహారాష్ట్రలో ఎన్నేసి డ్యాములు నిర్మించారో, మీ వాటాగా నేను మోసుకొచ్చే నీళ్లు ఎన్ని గల్లంతవుతున్నాయో 'పవర్'ఫుల్‌గా చెప్పాడు!



తెలంగాణ అంటే నాకెంతో ఇష్టం. ఇక్కడ కాసేపు ఉండి.. మీ పొలాలను ముద్దాడుదామంటే.. నాకు నిలువ నీడెక్కడిది? అరవై ఏండ్ల సమైక్యపాలనలో మగ్గిన మీ దాహార్తి తీర్చాలని తల్లిగా ఎంత తల్లడిల్లేదాన్నో! అప్పటి పాలకులు నన్ను కిందికి తరిమారే తప్ప.. నా ప్రవాహానికి అడ్డుకట్ట వేయలేకపోయారు. ఈ ప్రాంతానికే చెందిన నేతలు ఈ దారుణాన్ని చూస్తూ ఉండిపోయారే కానీ... నా మనసెరిగి మసులుకోలేదు. వారికేం తెలుసు ఈ తల్లి బాధ. మీ కడగండ్లు బాపడానికి ప్రవాహంతో వెల్లువెత్తి వచ్చేదాన్ని. ప్రమాద హెచ్చరికలు జారీచేసి చేతులు దులుపుకొనేవారు. అంతేకానీ,

> 3వ పేజీలో





తెలంగాణ గంగావతరణం

నేడే కాళేశ్వరం వార్షికోత్సవం

కొత్తగా నీరొచ్చిన పంట **20,33,572** ఎకరాలు

పెరిగిన సాగు విస్తీర్ణం **2 కోట్ల 20 లక్షల** ఎకరాలు



పెరిగిన ధాన్యం ఉత్పత్తి **2 కోట్ల 70 లక్షల టన్నులు**

పెరిగిన అన్ని రకాల పంటల దిగుబడి **4,65,24,336 టన్నులు**



హైదరాబాద్‌కు తాగునీరు **30 టీఎంసీలు**

గ్రామాలకు తాగునీరు **10 టీఎంసీలు**

పరిశ్రమలకు నీరు **16 టీఎంసీలు**



పెరిగిన భూగర్భ జలాల మట్టం **5.36 మీటర్లు పైకి**

కాళేశ్వరంతో నిండిన చెరువులు, కుంటలు **2,599 కుంటలు, 817 చెరువులు**

నిండిన చెక్‌డ్యామ్‌లు - 66



13 సస్యశ్యామలంగా మారిన జిల్లాలు

ఐదు విధాల అద్భుతం.. కాళేశ్వర జలసౌధం!

ఒక గీత గీసి... అది పెద్దదా? చిన్నదా?? అని చెప్పమంటే కష్టం. అదే దాని పక్కన మరో గీత గీస్తే... మొదటి గీత గొప్పతనమేందో సమగ్రంగా అర్థమవుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు ఘనత కూడా అంతే. మేం సాగరాలు నిర్మించామని తాజా పాలకులు తాతల కథలు చెప్తున్నారు. కానీ అవి ఎప్పుడు కాగితాల మీదకొచ్చాయి... ఎప్పుడు భూమిపూజకు నోచుకున్నాయి... మరెప్పుడు పూర్తయి తెలంగాణ రైతన్న గోస తీర్చాయి. తరాలు మారినా తెలంగాణ బీడు భూముల తలరాత మారలేదు కదా!

మరి ఆ ఘనకార్యాన్ని ఎందుకో చెప్పుకోరు!! అవన్నీ ప్రజలకు తెల్వదు... మేం చెప్పేదే నమ్ముతారనుకొని ఇష్టానుసారంగా మాట్లాడతారు. వాస్తవాల్ని వాళ్లు చెప్పకపోవచ్చు... కానీ తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి ఏ ఒక్క చిన్న ప్రాజెక్టును పట్టుకున్నా దశాబ్దాల గోసను ఒక కథలా వినిపిస్తుంది. ఆ ప్రాజెక్టుల గోడును... తెలంగాణ రైతాంగ గోసను విన్నందునే 'తెలంగాణ సాగునీటి రంగమంటే రాసుకుంటే రామాయణమంత, చెప్పుకుంటే భాగవతమంత' అని ఒక్క వాక్యంలో ఈ నేల ఆర్ద్రతను విప్పారు. అందుకే కేసీఆర్ తెలంగాణకు పట్టిన ఆ గతిని మార్చారు. కాళేశ్వరంతో కొత్త చరిత్రను సృష్టించారు.

అన్నం ఉడికిందనేందుకు ఒక మెతుకు పట్టుకుంటే చాలు! కుండ మొత్తం పిసకాల్సిన పని లేదు!! కాళేశ్వరం గొప్పతనమేందో తెలుసుకునేందుకు ఆ గీత పక్కన ఉమ్మడి రాష్ట్రంలో ఘనత వహించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గీసిన ఒక గీతను పెట్టే ప్రయత్నమే ఇది అంతే! కాళేశ్వరం గొప్పతనమేందో ఆ గీతలే వివరిస్తాయి. నిప్పుకు చెదలా... ఒక బరాజ్‌లో ఒక పిల్లర్ కుంగిన ఘటనను తీసుకొని రాజకీయ యాగీ చేసినంత మాత్రాన కాళేశ్వరం గొప్పతనాన్ని మసకబార్చలేరు. కేసీఆర్ భగీరథ సంకల్పాన్ని.. చరిత్రను చెరిపేయలేరు.

మేడిగడ్డను ఎండబెడితే... మిడ్‌మానేరుకు గోదారిని ఎత్తిపోసే బాహుబలి మోటార్లు... మిడ్‌మానేరు నుంచి పలు దశల్లో కొండపోచమ్మసాగర్‌కు ఎదిగి దుంకే గోదావరి సవ్వడులు.. హైదరాబాద్ నగరవాసుల దాహార్తిని తీర్చే మల్లన్నసాగర్ కాళేశ్వర జలాలు... 'జై కాళేశ్వరం జైజై కేసీఆర్' అని నినదిస్తూనే ఉంటాయి అంటూ

సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి గుండాల కృష్ణ రాసిన ప్రత్యేక కథనం

నాడు పెను గంగకు 47 ఏండ్లు

1 కాళేశ్వరం మూడేండ్లలోనే!

ఐదు టీఎంసీల ప్రాజెక్టు కోసం మూడున్నర దశాబ్దాల డ్రామా నడపొచ్చనే అద్భుతమెక్కడైనా విన్నారా? అదే పెనుగంగ ప్రాజెక్టు. 1978లో మహారాష్ట్రతో అంతర్రాష్ట్ర ఒప్పందం, తెలంగాణ ఏర్పడేనాటికి ఈ ప్రాజెక్టు కోసం తట్టెడు మట్టి పని జరగలేదు. సర్వేలు అంటూ అక్షరాలా 62 లక్షల రూపాయలు ఖర్చు చూపారు. తెలంగాణలో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 2016లో మళ్లీ మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని చనాక-కొర్టా బరాజ్‌ను నిర్మించింది. 45 లక్షల ఎకరాలకు సాగు నీరందించే కాళేశ్వరాన్ని రికార్డు సమయంలో పూర్తి చేసింది. అందుకే మంటి పనికైనా ఇంటోడు ఉండాలనే సామెత తెలంగాణ గడ్డ మీద ఊరికనే పుట్టలేదు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు కేవలం ఐదు టీఎంసీలు అందిస్తే దాదాపు 50వేల ఎకరాలకు సాగునీరు అందుకొని జీవితాన్ని గడపాలని ఆ ప్రాంత రైతులు ఆశపడ్డారు. వారి ఆశల్ని ఓట్లుగా మలుచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు కాగితాల మీద పెట్టిందే లోయర్ పెనుగంగ ప్రాజెక్టు. 1978, ఆగస్టు 7న మహారాష్ట్ర-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు లోయర్ పెనుగంగపై అంతర్రాష్ట్ర ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ తర్వాత మూడున్నర దశాబ్దాలకు పైగా జనాన్ని ఏమారుస్తూ వచ్చారు. కనీసం పెనుగంగపై చనాకా-కొర్టా బరాజ్ ఒక్కటి కట్టినా దశాబ్దాలుగా ఆశపడిన రైతులకు కొంచమైనా ఫలాలు అందేవి. చివరకు తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా కాగితాల మీదున్న పెనుగంగ ప్రాజెక్టును భూమి మీదకు తీసుకువచ్చారు. ప్రధాన డ్యాం నిర్మాణానికి 2016 జూలై 4న రూ.1227 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం పాలనా అనుమతి ఇవ్వడమే కాదు, మహారాష్ట్రను ఒప్పించి 2016 ఆగస్టు 23న చారిత్రక ఒప్పందం చేసుకున్నారు. రూ.368 కోట్లతో టెండర్లు పూర్తి చేసి, పనులు కూడా పూర్తి చేయడంతో 13,500 ఎకరాలకు సాగు నీరు అందించడంతో పాటు బేల, జైనాథ్, ఆదిలాబాద్, తామ్సీ మండలాల పరిధిలోని 98 గ్రామాలకు సాగు, తాగు నీరు అందుతున్నది.


మూడేండ్లలోనే తెలంగాణ మాగాణం

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు అనేది కాంగ్రెస్ హయాంలో తెరపైకి రాలేదు. హైదరాబాద్ స్టేట్‌లోనే 300 టీఎంసీల గోదావరి జలాల వినియోగం కోసం రూపొందించిన ప్రాజెక్టు అది. వైఎస్ హయాంలో విష వలయంలో అమర్చి 2008లో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అంటే దశాబ్దాల పాటు గోస తీసిన ప్రాజెక్టు అది. చివరకు కేసీఆర్ రీడిజైనింగ్‌లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టుగా దానికి రూపకల్పన చేశారు. 2014, జూన్ 2న కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరింది. 2015లో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా లైడార్ సర్వే చేపట్టింది. 2016 మే, 2వ తేదీన సీఎం కేసీఆర్ లక్ష్మి (మేడిగడ్డ) బరాజ్‌కు శంకుస్థాపన చేశారు. మూడు నెలల వ్యవధిలోనే మహారాష్ట్రతో కీలకమైన అంతర్రాష్ట్ర ఒప్పందాన్ని పూర్తి చేశారు. కాలంతో పోటీ పడుతూ పని చేయించడంతో 2019 జూన్ 21న ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల సాధ్యమైంది. మూడు సంవత్సరాల్లోనే ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం మొదలైంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు మేం రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నాం.. అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు.



పలు ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల శంకుస్థాపన-ప్రారంభం-నిర్మాణ వ్యవధి వివరాలు ఇవి...

ప్రాజెక్టు	శంకుస్థాపన	ప్రారంభం	నిర్మాణ వ్యవధి
ధవళేశ్వరం	1847	1852	5 ఏండ్లు
నాగార్జునసాగర్	1955	1967	12 ఏండ్లు
శ్రీశైలం	1960	1981	21 ఏండ్లు
శ్రీరాంసాగర్	1963	1977	14 ఏండ్లు
మిడ్‌మానేరు డ్యాం	2005	2018	13 ఏండ్లు
లోయర్ మానేరు డ్యాం	1974	1985	11 ఏండ్లు
కాళేశ్వరం	2016	2019	3 ఏండ్లు



2 నీళ్లున్న చోట తొలిసారి!

ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లొకచోట.. ప్రాజెక్టులు మరోచోట • గోదావరి జలాలూ కష్టమే

తెలంగాణ ఏర్పడేనాటికి గోదావరిపై ప్రాజెక్టుల పేరిట ఖర్చు చేసిన మొత్తం ఏకంగా రూ.30 వేల కోట్లకు పైగా ఉంటే మొన్నటిదాకా గోదావరిలో తెలంగాణకు దక్కింది కనాకష్టంగా వంద టీఎంసీలు! అది కూడా శ్రీరాంసాగర్‌కు వరద వస్తేనే! మరి ఒక్క కాళేశ్వరంతో ఇప్పుడు తెలంగాణ రోజుకు మూడు టీఎంసీల ప్రాణహితజలాలను ఎత్తిపోసుకునే వ్యవస్థ ఉంది. అందుకే నీళ్లు ఒకచోట ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి ప్రాజెక్టులు మరో చోట్ల డిజైన్ చేశారు. అవిగో ప్రాజెక్టులు.. అల్లదిగో గోదావరి జలాలు.. అనే విష వలయాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ ఛేదించారు.

కుట్రపూరితంగా పక్కన పెట్టేశారు

సుదీర్ఘ గోదావరి మహారాష్ట్రలో పుట్టి.. తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్‌కు చేరి ఆపై కడలిలో కలుస్తుంది. ఈ ప్రస్థానంలో ఉప నదులు కలిసి గోదావరికి జీవం పోస్తాయి. అందుకే గోదావరిని 12 సబ్ బేసిన్లుగా విభజించారు. ఇందులో మహారాష్ట్ర నుంచి తెలంగాణకు వచ్చి సంగమించే ప్రాణహిత.. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా తెలంగాణలో ప్రవేశించి కలిసే ఇంద్రావతి.. దిగువన ఏపీలోకి ప్రవేశించగానే వచ్చి చేరే శబరి.. కేవలం ఈ మూడు సబ్ బేసిన్ల నుంచి 61.13 శాతం జలాలు వచ్చి గోదావరిలో చేరుతాయి. అంటే ఒక ఏడాది గోదావరిలో 1000 టీఎంసీల నీళ్లు ఉంటే అందులో కేవలం ఈ మూడు సబ్ బేసిన్ల నుంచే 611 టీఎంసీలు వస్తయన్నమాట. ఇందులో శబరి ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తుంది. అంటే తెలంగాణకు జీవధారలు ప్రాణహిత, ఇంద్రావతి. అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి గోదావరి జలాల వినియోగానికి అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించారు. 330 టీఎంసీల ప్రధాన గోదావరిజలాల వినియోగానికి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రూపకల్పన జరిగితే, మరో 300 టీఎంసీల ప్రాణహిత-ఇంద్రావతి వినియోగానికి ఇచ్చంపల్లి ప్రాజెక్టును రూపొందించారు. దీనికి అదనంగా వంద టీఎంసీల వినియోగానికి కంతనపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేశారు. ఇలా నీళ్లున్న చోట ప్రాజెక్టులను కట్టేలా డిజైన్ చేయాలి. కానీ ఆంధ్రప్రదేశ్‌తో కలిసిన తర్వాత ఆరు దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్, టీడీపీలు వీటన్నింటినీ కుట్రపూరితంగా పక్కన పెట్టాయి. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టును కూడా ప్రాణహితగానీ, ఇంద్రావతి జలాల ఆధారంగా నిర్మించలేదు. దేవాదుల ప్రాజెక్టు చేపట్టినా నదిపై చుక్క నీటి నిల్వ లేకుండానే డిజైన్ చేశారు. అప్పర్ గోదావరి (జీ1), ప్రవర (జీ2), పూర్ణ (జీ3), మంజీరా (జీ4), మధ్య గోదావరి (జీ5), మానేరు (జీ6)పైనే ప్రాజెక్టులు కట్టారు. కాకపోతే తెలంగాణ సమాజాన్ని మభ్య పెట్టేందుకు ఉమ్మడి రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. తెలంగాణ ఏర్పడేనాటికి గోదావరి ప్రాజెక్టులపై రూ. 30వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు రికార్డులు చెప్తున్నాయి. శ్రీరాంసాగర్‌కు మంచి ఇన్‌ఫ్లో వస్తే ఆ ఏడాది వంద టీఎంసీల వరకు వినియోగం జరిగేది. లేకపోతే గోదావరి బేసిన్ అంతా ఎడారే. కానీ ప్రతి సంవత్సరం వేలాది టీఎంసీల గోదావరిజలాలు పోలవరం మీదుగా ధవళేశ్వరం ప్రాజెక్టుకు చేరి ఆపై సముద్రంలో కలుస్తున్నాయి.

గోదావరిలో 75 శాతం డిపెండబిలిటీపై నీటి లభ్యత 3,216 టీఎంసీలుగా ఉన్నప్పుడు సబ్ బేసిన్ల నీటి లభ్యత వాటా ఇలా

సబ్ బేసిన్-నీటి లభ్యత వాటా (శాతాల్లో)

సబ్ బేసిన్	వాటా
జీ1-అప్పర్ గోదావరి	7.90
జీ2-ప్రవర	1.10
జీ3-పూర్ణ	1.89
జీ4-మంజీరా	4.03
జీ5-మిడిల్ గోదావరి	5.90
జీ6-మానేరు	1.38
జీ7-పెన్‌గంగ	4.21
జీ8-వార్ధా	5.27
జీ9-ప్రాణహిత	25.96
జీ10-లోయర్ గోదావరి	7.19
జీ11-ఇంద్రావతి	22.93
జీ12-శబరి	12.24

రికార్డు వడ్లే అసలు అవార్డు

తెలంగాణ రైతులు రికార్డుస్థాయిలో వడ్లు పండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రుల నోటి నుంచి అనేకసార్లు వచ్చిన మాటలివి. వీరంతా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల్లో ఉన్నవారే. కానీ అప్పట్లో ఏ ఒక్కనాడు కూడా ఈ మాట వారి నోటి నుంచి రాలేదు. ఎందుకంటే ప్రాణహిత, ఇంద్రావతి జలాల వినియోగమే లేదు. కానీ కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన తర్వాత గోదావరి బేసిన్ ముఖచిత్రమే మారిపోయింది. తెలంగాణ ఏర్పడే నాటికి 90 టీఎంసీల శ్రీరాంసాగర్ అతి పెద్ద ప్రాజెక్టు. కానీ ఇప్పుడు బేసిన్‌లో దాదాపు 350 టీఎంసీల గోదావరి జలాలను నిల్వ చేసుకునేంత సామర్థ్యం తెలంగాణకు వచ్చింది. గోదావరి బేసిన్‌లో 350 టీఎంసీల నిల్వ ఉందంటే వినియోగం ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దీనికి ప్రధాన కారణం ప్రాణహితజలాల వినియోగం. మేడిగడ్డ దగ్గర ప్రాణహిత జలాల్ని ఒడిసిపట్టి ప్రధాన గోదావరి మీదుగా బేసిన్ మొత్తాన్ని సస్యశ్యామలం చేసే శక్తియుక్తులు ఇప్పుడు తెలంగాణ సొంతం. చివరకు బకెట్ నీటిని కూడా ఒడిసిపట్టలేని దేవాదులకు సమ్మక్క బరాజ్ ద్వారా ఏడాది పొడవునా అవసరమున్నపుడు నీటిని ఎత్తిపోసుకునే ఒడుపు తెలంగాణ సొంతమైంది. ఆరొందల మీటర్ల దిగువన పోతున్న జలాల్ని ఎత్తి లక్షలాది బీడుల్ని మాగాణం చేసే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ సాకారం చేశారు.

అంచనాకు 400 రెట్లు దాటిన శ్రీరాం సాగర్ వ్యయం

3 అంచనా తప్పని కాళేశ్వరం

ఒక సాగునీటి ప్రాజెక్టు మొదలుపెట్టిన సమయంలోని అంచనా వ్యయం ఏకంగా 400 రెట్లకు పైగా పెరగడం ఎప్పుడైనా విన్నారా? అదే తెలంగాణలో గోదావరికి ముఖద్వారం.. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు. 1963లో నాటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేసినపుడు అంచనా వ్యయం 40 కోట్లు.. పూర్తయ్యే నాటికి 17 వేల కోట్లకు చేరింది. రిజర్వాయర్ నిర్మించి కాల్వలు తవ్వేలోపే సామర్థ్యం పడిపోయింది.

ఫేజ్-1, ఫేజ్-2 అనేలోపు కాల్వలు శిథిలావస్థకు చేరాయి. దీనిపై మరో రెండు లిఫ్టులు పూర్తయ్యేసరికి అసలు ప్రధాన గోదావరినే ఒట్టిపోయింది. అంచనా వ్యయం రూ. 17 వేల కోట్లకు పెరిగినా పూర్తిస్థాయి ఫలాలు అందని దుస్థితి. ఇలాంటి ప్రాజెక్టు నిర్మించిన కాంగ్రెస్, ప్రతిపాదిత సమయం(మూడేండ్లు)లోనే రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో మొదలుపెట్టి, అంతే వ్యయంతో పూర్తయిన కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్నది. మూడో టీఎంసీ అంచనా వ్యయాన్ని జోడించి అంచనాలు పెరిగాయని అబద్ధాలు వల్లేవేస్తున్నది. ఘనత వహించిన కాంగ్రెస్ నిర్మాణం ఎస్సారెస్పీతో కాళేశ్వరాన్ని పోలిస్తే 399 రెట్లు ప్రజల సొమ్ము ఆదా అయినట్లే.



తెలంగాణ ఖాతాలో ఒక సాగునీటి ప్రాజెక్టును చూపించాలనే ఒకే ఒక్క ఉద్దేశంతో చేపట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులు 1963లో మొదలైతే తెలంగాణ ఏర్పడేనాటికి సగం కూడా పూర్తవలేదు. 1964లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.40 కోట్లు. మొదటి దశ పూర్తయ్యే నాటికి దాని అంచనా విలువ దాదాపు ఐదు వేల కోట్ల రూపాయలకు చేరుకున్నది. రెండో దశ కింద కాకతీయ కాల్వ విస్తరణ. 1990లో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ వరద కాల్వ, దానికి అనుబంధంగా మధ్య మానేరు, తోటపల్లి, గౌరవెల్లి జలాశయాలు కాల్వలు. 2.52 లక్షల ఎకరాలకు సాగునీరు అంటూ మరో ప్రాజెక్టు చేపట్టారు. 1996లో రెండో దశ అంచనా విలువ రూ.1331 కోట్లు. ఆపై 2009లో 4,729.26 కోట్లకు పెరిగింది. అలా ఇంతింతై... అన్నట్టు శ్రీరాంసాగర్ ప్రస్థానం రూ.40 కోట్లతో మొదలై రూ.17వేల కోట్లకు పైగా చేరింది. ముఖ్యంగా 346 కిలోమీటర్ల మేర నిర్మించిన కాకతీయ కాల్వ తెలంగాణ ఏర్పడేనాటికి దశాబ్దాలుగా నీళ్లు పారక, నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంది. వాస్తవంగా శ్రీరాంసాగర్ నిర్మాణ డిజైన్‌లో 75 శాతం డిపెండబులిటీపై సుమారు 156 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని లెక్కగడితే.. మహారాష్ట్రతో చేసుకున్న లోపభూయిష్టమైన అంతర్రాష్ట్ర ఒప్పందాన్ని అడ్డుపెట్టుకొని ఆ రాష్ట్రం ఎగువన ఎడాపెడా ప్రాజెక్టులు నిర్మించింది. చివరకు శ్రీరాంసాగర్ ఎఫ్ఆర్ఎల్‌లోనే బాబ్లీని కట్టింది. దీంతో నీటి లభ్యతలో భారీ లోటు ఏర్పడింది. దీనికి తోడు 112 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో జలాశయాన్ని నిర్మిస్తే ఇప్పుడు అది 80 టీఎంసీల సామర్థ్యానికి కుంచించుకుపోయింది. దీంతో 16 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో మొదలైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు భవితవ్యం అగమ్యగోచరంగా తయారైంది.


వేల కోట్ల భారాన్ని తప్పించిన కాళేశ్వరం

దేశ సాగునీటి చరిత్రలో ఏ ప్రాజెక్టును తీసుకున్నా దశాబ్దాల కాల వ్యవధి. ఫలితంగా వేల కోట్ల అంచనా వ్యయం పెంపు. ఏటా పెరిగే స్టీలు, సిమెంటు ధరలే తడిసిమోపడవుతాయి. అలాంటిది కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు 2016 మేలో శంకుస్థాపన చేసి 2019లోనే అందుబాటులోకి తీసుకువచ్చింది. గత సంప్రదాయం ఈ ప్రాజెక్టులోనూ పునరావృతమైతే ప్రస్తుతానికి దాని అంచనా వ్యయం కనీసంగా రూ.2 లక్షల కోట్లకు దరిదాపుల్లో ఉండేది. మూడో టీఎంసీని జోడించడంతోనే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం లక్ష కోట్ల మార్కును దాటింది. మూడేండ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవడంతో అతి తక్కువ వ్యయంతోనే తెలంగాణ గడ్డపై 141 టీఎంసీల జలాలను నిల్వ చేసుకునే సామర్థ్యం వచ్చింది. ముఖ్యంగా కాళేశ్వరంలో ఏడు ప్యాకేజీలతో గోదావరిలో ఎక్కడ నీటి లభ్యత ఉంటే అక్కడి నుంచి ఎత్తిపోసుకొని అవసరాలకు తగినట్టు వాడుకునే వెసులుబాటు ఉంది. కేవలం ప్రాణహితలోనే ఇన్‌ఫ్లోలు ఉంటే మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి తద్వారా బాహుబలి మోటార్ల ద్వారా ఎగువన కొండపోచమ్మసాగర్ దాకా నీటిని తీసుకుపోవచ్చు. ఎల్లంపల్లికి ఇన్‌ఫ్లోలు ఉంటే మేడిగడ్డ నుంచి ఎత్తిపోత అవసరముండదు. శ్రీరాంసాగర్‌కు వరద వస్తే మేడిగడ్డ-ఎల్లంపల్లి-మిడ్‌మానేరు లింకుల్లోని ఎత్తిపోతలు నిలిపివేయొచ్చు. వీటన్నింటికీ తోడు కాళేశ్వరం ప్రాజెక్టుతో శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, ఎల్ఎండీతో పాటు సింగూరు, నిజాంసాగర్ వంటి ప్రాజెక్టులకు సైతం జీవం వచ్చింది.

₹1.2 లక్షల కోట్లు

మూడేండ్లలో కాళేశ్వరాన్ని నిర్మించడంతో ప్రజాధనం ఆదా

దేవాదులతో గ్లాసు నీటికి ఏడు రూపాయలు!



4

12 ఏండ్లలో మోట కొట్టింది 66 టీఎంసీలే

ఒక్క రోజులోనే 3 టీఎంసీల ఎత్తిపోత కాళేశ్వరం ఘనత

కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రారంభోత్సవం రోజునే పైపులు టపాసుల్లా పేలి గోదారమ్మ ఆకాశాన్ని ముద్దాడింది. అదే దేవాదుల ప్రాజెక్టు. 2008 నుంచి 2019 వరకు రూ.13 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తే ఎత్తిపోసింది కేవలం 66 టీఎంసీలు. అందుకే దేవాదుల ప్రాజెక్టు అంటే ఒక్క గ్లాసు నీటికి ఏడు రూపాయలు అనే వెటకారపు విశ్లేషణలు కూడా అప్పట్లో వెలువడ్డాయి. సమ్మక్క-సారక్క బరాజ్ నిర్మించే దాకా జీవచ్ఛవంలా ఉన్న దేవాదుల ఎక్కడ? ప్రాజెక్టు ప్రారంభించిన ఈ ఆరేండ్లలో వందల టీఎంసీల గోదావరి జలాల్ని బీడు భూములకు తరలించడమే కాకుండా 141 టీఎంసీల రిజర్వాయర్లను పూర్తి చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ?

కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సెగను తట్టుకోలేక 2003లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు దారిలేకున్నా గోదావరి చెంతకు ఒక మేస్త్రీని హెలిక్యాప్టర్‌లో ఎక్కించుకొని శిలాఫలకం వేసిన చరిత్ర ఈ ప్రాజెక్టుది. వంద గజాల్లో ఇల్లు కట్టుకుంటే కనీసం రెండు వేల లీటర్ల సంపు లేదా ట్యాంకు ఏర్పాటు చేసుకుంటాం. కానీ ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం ఉమ్మడి ఏటూరు నాగారం పరిధిలోని గంగారం వద్ద గోదావరి నదిపై ఇన్‌టేక్ పాయింట్ (చిన్న బావి లెక్క గుంత) ఏర్పాటు చేశారు. 2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును ప్రారంభించిన సమయంలో పైపులైన్లు పేలి నీళ్లు ఆకాశం ఎత్తున ఎగిసిపడ్డాయి. 2014 వరకు ఈ ప్రాజెక్టు కింద రూ.రూ.4,513.91 కోట్లు ఖర్చు చేశారు. అప్పటివరకు కేవలం పదిహేను టీఎంసీల గోదావరి జలాల్ని తెలంగాణ గడ్డ మీదకు ఎత్తిపోశారు. అంటే అప్పటివరకు జరిగిన వ్యయం, ఎత్తిపోసిన నీటిని బేరీజు వేస్తే రూ.300 కోట్లకు ఒక్క టీఎంసీని లిఫ్టు చేసినట్టుగా తెలుస్తుంది. చివరకు కేసీఆర్ రీడిజైనింగ్‌లో భాగంగా లోపభూయిష్టంగా ఉన్న డిజైన్‌ను సరిదిద్దేందుకు దేవాదుల ఇన్‌టేక్ పాయింట్ దిగువన సమ్మక్క (తుపాకులగూడెం) బరాజ్‌ను నిర్మించారు.

వంద కిలోమీటర్లకు పైగా సజీవ గోదావరి

ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి రంగంలో తెలంగాణకు జరిగే వివక్షను చూసి చలించిన రిటైర్డ్ ఇంజినీర్ హనుమంతరావు సైతం 'తెలంగాణ గోదావరిపై వరుస బరాజ్‌లను నిర్మించుకుంటే బాగుపడ్తది' అని సూచించారు. దిగువన సమ్మక్క బరాజ్, దాని మీద మేడిగడ్డ, ఆపై అన్నారం, సుందిల్ల.. దాని ఎగువన ఎల్లంపల్లి.. ఇంకో వరుసలో ఎల్ఎండీ, మిడ్‌మానేరు... పునర్జీవ పథకంతో శ్రీరాంసాగర్ వరద కాల్వ, దాని మీద శ్రీరాంసాగర్ రిజర్వాయర్.. ఇలా వందల కిలోమీటర్ల గోదావరి ఏడాది పొడవున నీటి నిల్వతో సజీవంగా ఉండాలనే స్వప్నంతో రీడిజైనింగ్ చేపట్టారు. పట్టుబట్టి పూర్తి చేసి 130 కిలోమీటర్లకు పైగా సజీవ గోదావరి జల దృశ్యాలను తెలంగాణ సమాజం కండ్ల ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో లీటరు నీటి నిల్వలేని దేవాదుల ఎక్కడ? వందల కిలోమీటర్ల సజీవ జల దృశ్యాల కాళేశ్వరం ఎక్కడ??

ఒక ప్రాజెక్టును వ్యతిరేకించిన నోళ్లు అదే ప్రాజెక్టును ప్రశంసిస్తే! ఒక నిర్మాణానికి వ్యతిరేకంగా ధర్నాలు చేసిన వాళ్లే పూర్తయిన ఆ నిర్మాణానికి దండం పెడితే! నిజమే.. ఆ ఘనత కాళేశ్వరం ప్రాజెక్టుదే. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మొదలు గతంలో మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కానీ ఇప్పుడు హైదరాబాద్ తాగునీటి వ్యవస్థకు ఆ మల్లన్నసాగరమే భవిష్యత్తు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి మంచినీటితో పాటు మూసీ ప్రక్షాళనకు కూడా గోదావరి జలాలను తరలించనున్నారు. ఆ పథకం పనులకు భూమిపూజ సందర్భంగా రేవంత్‌రెడ్డి కూడా కాళేశ్వరం ప్రాజెక్టుకు చేతులెత్తి మొక్కాల్సిందే.

భాగ్యనగరికిదే జల భాగ్యం


హైదరాబాద్ తాగునీటికి కేసీఆర్ శాశ్వత భరోసా



హైదరాబాద్‌లో ఎండాకాలం వచ్చిందంటే జలమండలి కార్యాలయం ముందు ఖాళీ బిందెల ప్రదర్శన ఓ ఆనవాయితీగా ఉండేది. కాలనీల్లో ట్యాంకర్ల వద్ద నీటి యుద్ధాలు నిత్యకృత్యంగా కనిపించేవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ నుంచి రైల్వే వ్యాగన్లలోనూ నీటిని నగరానికి తరలించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉంది. పూర్వం హుస్సేన్‌సాగర్ నుంచి రా వాటర్‌ను తీసుకొని నారాయణగూడలో ఉన్న ఫిల్టర్ బెడ్లలో శుద్ధి చేసి హైదరాబాద్ నగరానికి తాగు నీటిని అందించేవారు. అంటే నగరం పరిధిలోనే తాగు నీటి సరఫరా వ్యవస్థ ఉండేది. కాలక్రమేణా హుస్సేన్‌సాగర్ అది కాలుష్య కూపంలా తయారై కనీసం ఆ నీటిని ముట్టుకునే పరిస్థితి కూడా లేదు. ఈ క్రమంలో హైదరాబాద్ విశ్వనగరంగా విస్తరించడంతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, సింగూరు, మంజీరా, కృష్ణా, గోదావరి... ఇలా వందల కిలోమీటర్ల దూరం నుంచి నదీజలాల్ని తరలించినా హైదరాబాద్ తృష్ణ తీరడం లేదు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఎప్పటికప్పుడు కొత్తగా తాగునీటి పథకాలు చేపట్టి నగరానికి నీటిని తరలించారేగానీ ఒక సాగునీటి ప్రాజెక్టులో అంతర్భాగంగా హైదరాబాద్‌కు శాశ్వత భరోసా కల్పించిన దాఖలాలు లేవు.

కాళేశ్వరం గంగతో శాశ్వత భరోసా

ప్రస్తుతం హైదరాబాద్‌లో తాగునీటికి ఢోకా లేకున్నా, విపరీతంగా అభివృద్ధి చెందుతున్న ఈ మహా నగరం పరుగులు ఆగకుండా ఉండాలంటే పుష్కలమైన నీటి వసతితో శాశ్వత భరోసా ఉండాలి. అందుకే కేసీఆర్ కాళేశ్వరం రూపకల్పనలోనే ముందుచూపుతో వ్యవహరించారు. నగరానికి సమీపంలోనే 15 టీఎంసీల కొండ పోచమ్మ సాగర్, 50 టీఎంసీల మల్లన్నసాగర్ భారీ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ తాగునీటికి 30 టీఎంసీలను కేటాయించడంతో పాటు పారిశ్రామిక అవసరాలకు సైతం మరో 16 టీఎంసీలను కేటాయించారు. ఈ నేపథ్యంలో గత కేసీఆర్ ప్రభుత్వం కొండపోచమ్మసాగర్ నుంచి నగరానికి తాగునీరు, మూసీ ప్రక్షాళనకు గోదావరి జలాల్ని తరలించాలని నిర్ణయించింది. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం నీటి సేకరణ వనరును మల్లన్నసాగర్‌కు మార్చుకుంది. అయినప్పటికీ అది కూడా కాళేశ్వరంలోని అంతర్భాగమే. దీంతో మరికొన్ని సంవత్సరాల్లో నగరానికి అదనంగా రోజుకు 340 మిలియన్ గ్యాలన్ల తాగు నీరు రావడంతో పాటు మురికికూపంగా తయారైన మూసీ గోదావరిజలాలతో విముక్తి పొందనుంది.



తెలంగాణ గంగావతరణం

నేడే కాళేశ్వరం వార్షికోత్సవం

బరాజ్‌లు:	3
రిజర్వాయర్లు:	15
సబ్‌స్టేషన్లు:	19
పంప్‌హౌజ్‌లు:	21

సొరంగాల పొడవు **203** కిలోమీటర్లు

గ్రావిటీ కెనాల్స్ పొడవు **1531** కిలోమీటర్లు

ప్రెజర్ మెయిన్స్ పొడవు **98** కిలోమీటర్లు



నీటి నిల్వ సామర్థ్యం **141** టీఎంసీలు

లిఫ్టింగ్ ఎత్తు **530** మీటర్లు



240 కాళేశ్వరం ద్వారా టీఎంసీల నీటి వినియోగం

జన జీవనంపై జలముద్ర



ప్రతి రంగంపైనా కాళేశ్వర ప్రభావం

కాళేశ్వర నిర్మాణం నవజీవన దృశ్యాన్ని కనుల ముందు సాక్షాత్కరింపజేసింది. వ్యవసాయరంగంతో పాటు అనేక రంగాలను బతికించింది. బహుముఖేనా అభివృద్ధికి కారణమైంది. తాగు, సాగు నీటి అవసరాలను తీర్చడంతో పాటు మత్స్య, పాడి పరిశ్రమలకు పునరుజ్జీవం పోసింది. పారిశ్రామిక, పర్యాటక రంగాలకు ఊతమిచ్చి, రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చింది. సమైక్యపాలనలో పడావు పడ్డ ప్రాజెక్టులకు జలకళను తెచ్చి, బీడు భూముల్లో పచ్చదనం నింపింది. నాటి కరువునేలను ముద్దాడిన కాళేశ్వరగంగ జలపరవళ్లతో తెలంగాణ సస్యశ్యామలమైంది. జీవవైవిధ్యం, పాడిపంటలతో బతుకుచిత్రం మార్చింది. వలస బతుకులను మళ్లీ పల్లెబాట పట్టించింది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలకు సరికొత్త రూపమిచ్చింది. అందుకే 'కాళేశ్వరం' ఓ అద్భుత సాహసం, ఇంజినీరింగ్ ప్రతిభకు చిహ్నమని ప్రపంచమంతా కొనియాడింది అంటూ స్టేట్ బ్యూరో ప్రతినిధి మ్యాకం రవికుమార్ రాసిన ప్రత్యేక కథనం.

పడావుపడ్డ ప్రాజెక్టులకు, బీళ్లకు అండ

సిరుల ధాన్యాన్ని కురిపించిన కొండ

- తరగని భూగర్భ జలాలభాండాగారం
- సాగు, తాగునీటికి అక్షయతూణీరం
- మత్స్యసంపద వృద్ధికి దోహదకారి
- పాడిపరిశ్రమ అభివృద్ధికి ఉపకారి
- వలస బతుకులు మార్చిన ఆలయం
- జీవవైవిధ్యానికి ఆధునిక దేవాలయం

(మ్యాకం రవికుమార్)

హైదరాబాద్, జూన్ 20 (నమస్తేతెలంగాణ): సీఎం కేసీఆర్ మానసపుత్రిక కాళేశ్వరం ఎత్తిపోతల పథకం తెలంగాణ జలప్రదాయినిగా నిలుస్తున్నది. నవజీవనానికి బాటలు పరుస్తున్నది. రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చి వేస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానంలోనూ, నిర్మాణ కౌశలంలోనూ, బహుముఖ ప్రయోజనాలను అందిస్తూ ప్రపంచానికే తలమానికంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫలాలు ఇప్పుడు తెలంగాణకు అందుతున్నాయి. మొత్తంగా ప్రాజెక్టు కింద ఉన్న 13 జిల్లాల రూపురేఖలు మారిపోతున్నాయి. రెండుపంటలకు భరోసా లభించగా, కొత్తగా ఆయకట్టు అభివృద్ధి చెందుతున్నది. గడిచిన కొన్నేండ్లుగా పంటల దిగుబడి ఆయా జిల్లాల్లో గణనీయంగా పెరగడమే అందుకు నిదర్శనం. ప్రతీఇంట ధాన్యం సిరులు తొణికిసలాడటంతో రైతన్న ఆదాయం పెరిగింది. వలసలు ఆగిపోయాయి. అదేవిధంగా ప్రాజెక్టు కింద ఉన్న జిల్లాల్లో భూగర్భజలాల మట్టం కూడా రికార్డుస్థాయిలో పెరిగింది. మత్స్యసంపద ఎంతో అభివృద్ధి చెందింది. నీటి వనరుల గణనీయ వృద్ధితో ఆయా జిల్లాల్లో పర్యావరణ సమతుల్యత నెలకొంటుండడంతో పాటు విదేశీపక్షులు, జంతుజాలం వచ్చిచేరుతున్నది. అలా తెలంగాణ గడ్డ జీవవైవిధ్య నిలయంగా మారుతున్నది.



జీవ వైవిధ్యానికి నిలయం

నీటి వనరులున్న చోటనే జీవజాతులు ఆవాసాలను ఏర్పరచుకోవడం సహజమే. కాళేశ్వరం ప్రాజెక్టు.. రాష్ట్ర సహజ జీవావరణ వ్యవస్థలోనూ గణనీయమైన మార్పును తీసుకువస్తున్నది. పచ్చదనానికి ఊపిరిపోస్తున్నది. జీవవైవిధ్యతను పెంపొందిస్తున్నది. తత్ఫలితంగా రాష్టం ఎల్లలు దాటిన దశాబ్దాల కిందటి వలసపక్షులు సొంత గూటికి చేరుతున్నాయి. మానేరులో కనువిందు చేస్తున్నాయి. కవ్వాల్ రిజర్వ్ ఫారెస్టుకు మహారాష్ట్రలోని తడోబా, తిప్పేశ్వరం రిజర్వ్ ఫారెస్ట్ నుంచి పులులు వలసవస్తున్నాయి. పోచారం అభయారణ్యంలో కృష్ణజింకలు ఏళ్ల తర్వాత దర్శనమిచ్చాయి. దాదాపు 17 ఏండ్ల అనంతరం భూపాలపల్లి ప్రాంతంలో పెద్దపిల్లులు సందడి చేస్తున్నాయి.

శ్రీరాం సాగర్‌కు కొత్త కళ

ఉమ్మడి ఏపీలో గోదావరిపై నిర్మాణం జరిగిన ఒకే ఒక్క భారీ ప్రాజెక్టు ఇది. 1964లో ప్రాజెక్టు పనులు మొదలుపెడితే రెండు దశాబ్దాలపాటు కొనసాగాయి. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి నీటి విడుదల ప్రారంభించేనాటికే ప్రధాన జలాశయం సామర్థ్యం 12 టీఎంసీలు తగ్గింది. కాల్వలన్నీ పూర్తయ్యేసరికి మరో పది టీఎంసీల సామర్థ్యం తగ్గింది. అప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో దిద్దుబాటుకు ఏవైనా చర్యలు చేపట్టారా? అంటే అదీ లేదు. పైగా ఆయకట్టుకే దిక్కులేని ఎస్సారెస్పీని ఆధారంగా చేసుకుని ఎస్సారెస్పీ స్టేజీ 2 చేపట్టారు. పూర్తైన కాలువలు సైతం నీళ్లు ఇవ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్న దుస్థితి. అయితే రాష్ట్ర ఏర్పాటు తరువాత ఎస్సారెస్పీకి కేసీఆర్ కొత్తజీవాన్ని అద్దారు. మిడ్‌మానేరు, వరద కాలువ పెండింగ్ పనులను పూర్తిచేశారు. అంతేకాదు కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎస్సారెస్పీని అనుసంధానించారు. వరద కాలువను రిజర్వాయర్‌గా తీర్చిదిద్దారు. అటు ఎస్సారెస్పీకి ఎత్తిపోసుకునే ఏర్పాట్లు చేశారు. ఇటు వరద కాలువ నుంచి ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్‌కు ఎల్‌ఎండీ దిగువ ఆయకట్టుకు జలాలను అందించేందుకు లింక్ కెనాల్‌లను ఏర్పాటు చేశారు. వెరసి ఎస్సారెస్పీ ప్రాజెక్టు చరిత్రలోనే సువర్ణాధ్యాయం మొదలైనట్లయింది. కాళేశ్వరంతో శ్రీరాంసాగర్‌పై భారం గణనీయంగా తగ్గింది. లోయర్‌మానేరు డ్యామ్ ఎగువన ఉన్న ఆయకట్టుతో పాటు జలాశయం మీద ఆధారపడిన లక్ష్మీ, సరస్వతి కాల్వలు, లిఫ్టు పథకాలకు జలాశయం నుంచి నీటిని అందించారు. ఎల్‌ఎండీ దిగువన ఉన్న 9.68లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టుకు కాళేశ్వర జలాల్ని అందించారు. అందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆర్నెళ్ల పాటు కాకతీయ కాల్వలో ఆరు వేల క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతున్నది.

సాగుకు అనుబంధం- పర్యాటక బంధం

ఉమ్మడి పాలనలో గోదావరి బేసిన్‌లో కొన్ని ప్రాంతాలకే రిజర్వాయర్లు పరిమితమయ్యాయి. కానీ కేసీఆర్ అందుకు భిన్నంగా రాష్ట్రంలోని నలుమూలలా రిజర్వాయర్లను విస్తరించారు. నదులు, ఉపనదుల మీదనే కాకుండా ఆఫ్‌లైన్ రిజర్వాయర్లకూ ప్రాధాన్యతనిచ్చారు. కాళేశ్వరంలో భాగంగా రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ ఇలా చెప్పుకుంటూ అనేక రిజర్వాయర్లను నిర్మించారు. ఇవిగాకుండా మిషన్‌కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత చేపట్టి, చెక్‌డ్యామ్‌ల ద్వారా కూడా రాష్ట్రంలో నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచారు. తద్వారా పచ్చదనం పెరిగి మత్స్య, పాడిపరిశ్రమ, గొర్రెల పెంపకం తదితర రంగాలకూ ఊతమిస్తూ ఉపాధిబాటలు పరుస్తుండడం విశేషం. రిజర్వాయర్లకు తోడు ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం మత్స్య పరిశ్రమ అభివృద్ధికి మరింత ఊతమిచ్చింది. భారీ రిజర్వాయర్లు అందుబాటులోకి రావడంతో అవి టూరిస్ట్ డెస్టినేషన్‌గా కూడా మారుతున్నాయి. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్‌లే ఉదాహరణ. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే రాష్ట్రంలో నీటి నిల్వ సామర్థ్యం ఇప్పటికే 141టీఎంసీలకు పైగా పెరిగింది. ఇదిగాకుండా వాగులన్నింటిపైనా చెక్‌డ్యామ్‌లను నిర్మిస్తున్నారు. ఇలా మొత్తంగా ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు రాడార్‌లోనే 500టీఎంసీలకు పైగా నీరు నిల్వచేసుకునే స్థాయికి తెలంగాణ ఎదిగింది.

కాళేశ్వరం ప్రాజెక్టు కీలకఘట్టాలు

- శంకుస్థాపన–02.05.2016
- ప్రారంభం–21.06.2019
- మేడిగడ్డ నుంచి అన్నారం పంప్‌హౌజ్ ప్రారంభం–22.06.2019
- సుందిళ్ల బరాజ్ ప్రారంభం–21.07.2019
- ఎల్లంపల్లి నుంచి నంది మేడారం జలాశయానికి ఎత్తిపోతలు– 05.08. 2019
- శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి ఎగువ మానేరుకు నీటి మళ్లింపు– 11.08.2019
- శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి అనంతసాగర్‌కు ఎత్తిపోతలు– 16.03.2020
- అనంతగిరి జలాలు రంగనాయకసాగర్‌కు–11.03.2020
- రంగనాయక సాగర్ నుంచి మల్లన్నసాగర్‌కు జలాలు– 24.04.2020
- మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు జలాలు– 21.05.2020
- కొండపోచమ్మసాగర్ నుంచి నిజాంసాగర్‌కు జలాలు–06.04.2021



పరిశ్రమలకు నీరు ఖజానాకు రాబడి జోరు

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం 16 టీఎంసీలను పారిశ్రామిక అవసరాలకు కేటాయించింది. తద్వారా పరిశ్రమల నుంచి ఏటా రూ.4530.56 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా. ఎన్టీపీసీ, రామగుండం ఎరువుల కార్మాగారం నుంచి ఇప్పుడు నీటి సరఫరా రుసుము నేరుగా కార్పొరేషన్ ఖాతాలోకి వస్తున్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతలు ప్రారంభమైనాక ఎన్టీపీసీ ద్వారా పొందిన రుసుం రూ.72 కోట్లు. రామగుండం ఎరువుల కర్మాగారం నుంచి అందిన నీటి రుసుం రూ.3.25 కోట్లు. కాళేశ్వరం జలాల ఫలితంగానే సిద్ధిపేట జిల్లా ములుగులో కోకాకోలా కంపెనీ ఏర్పాటయింది. జీనోమ్‌వ్యాలీకి కూడా నీటి సరఫరా జరుగుతున్నది.



సింగూరుకు మోక్షం నిజాంసాగర్‌కు జీవం

ఉమ్మడి పాలకులు కుట్రపూరితంగా పుష్కలంగా నీటి లభ్యత ఉన్న ప్రాణహిత, ఇంద్రావతి బేసిన్‌లను వదిలి నీరు లభించని ప్రాంతాల్లో తెలంగాణ ప్రాజెక్టులను నిర్మించారు. అరకొర నీటినిల్వ సామర్థ్యంతో నిర్మించిన ఆ ప్రాజెక్టుల్లో ప్రతిపాదిత లక్ష్యాన్ని చేరుకోకముందే పూడికతో నీటినిల్వ సామర్థ్యం పడిపోయింది.

మంజీరాపై అప్పటికే ఉన్న నిజాంసాగర్‌కు నిలువునా ఉరివేసినట్లుగా సింగూరు ప్రాజెక్టును నిర్మించారు. కేవలం దానిని హైదరాబాద్ తాగునీటి కోసమే పరిమితం చేశారు. మరోవైపు నిజాంసాగర్‌కు మరింతగా నీటిలభ్యత పడిపోవడంతో ఆయకట్టుకు పడావు పడ్డది. మానేరుపై ఎగువ మానేరు, దిగువ మానేరు ప్రాజెక్టులకు నీరు రాని దుస్థితి. అయితే కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఉమ్మడిపాలకులు సృష్టించిన శతకోటి సమస్యలకు పరిష్కారం చూపింది. పాత ప్రాజెక్టుల ఆయకట్టుకు భరోసానివ్వడమేగాక కొత్త ఆయకట్టుకు పురుడుపోస్తున్నది. ఎగువ నుంచి వరద వచ్చినా, రాకున్నా ఎల్లంపల్లికి, ఎగువ, మధ్య, దిగువ మానేరుకు కాళేశ్వర గంగ శాశ్వత భరోసా కల్పించింది. మంజీరా మొహం చాటేసినా, సింగూరుకు కాళేశ్వరం ఊపిరులూదింది. ఆయకట్టుకు మోక్షం లభించింది. హల్దీ వాగుద్వారా చారిత్రక నిజాంసాగర్‌కు ప్రాణహిత జలాలతో కాళేశ్వరం ప్రాణం పోస్తున్నది.

పెరిగిన భూగర్భ జలం.. బోరుబావులకు ఊతం



చెరువులను విధ్వంసం చేసి ఉమ్మడి పాలకులు తెలంగాణ ఆయువు తీశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఛిద్రం చేశారు. కానీ కేసీఆర్ మిషన్ కాకతీయ పథకానికి శ్రీకారం చుట్టారు. చెరువుల పునరుద్ధరణ చేపట్టారు. ఉమ్మడి పాలకులు దశాబ్దాల నిర్లక్ష్యం మూలంగా చాలా చెరువులకు వరదవచ్చే మార్గాలే లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో మిషన్ కాకతీయ ఆశయాన్ని నెరవేర్చేందుకు కేసీఆర్ మరో బృహత్తర ఆలోచన చేశారు. గోదావరి జలాల్లో రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ వాటా 169 టీఎంసీలు. వాటిని పూర్తిగా వినియోగించుకోవడంతో చెరువులకు జలకళను తీసుకువచ్చేందుకు ప్రణాళికలను రూపొందించారు. అందులో భాగంగానే ప్రాజెక్టులకు చెరువులను అనుసంధానించాలని నిర్ణయించారు. వాగుల పునరుజ్జీవం పేరిట చెక్‌డ్యామ్‌లు నిర్మించారు. వాటన్నింటినీ గోదావరి బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టుల కాలువలతో అనుసంధానించారు. తూములు పెట్టి గొలుసుకట్టు చెరువులను అనుసంధానించారు. క్రమం తప్పకుండా చెరువులను నింపారు. తద్వారా భూగర్భజల మట్టం గణనీయంగా పెరిగింది. భూగర్భ జలాల మట్టం పెరుగుదలతో జలాల స్వచ్ఛత కూడా పెరిగింది. ఫ్లోరైడ్, ఆర్సెనిక్ తదితర హానికర మూలకాల గాఢత తగ్గిపోతున్నదని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

గోదావరి బేసిన్‌లో నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోయిన రిజర్వాయర్లు (టీఎంసీలలో)

ప్రాజెక్టు	నిర్మాణ స్టోరేజీ	ప్రస్తుత స్టోరేజీ	కోల్పోయిన నిల్వసామర్థ్యం	ఆయకట్టు (ఎకరాల్లో)
ఎస్సారెస్పీ	112	80.5	31.52	13,66,000
సింగూరు	29.92	28.27	1.63	40,000
నిజాంసాగర్	29.71	17.38	12.33	2,31,000
కడెం	7.6	4.6	2.9	68,000
అప్పర్‌మానేరు	3	2.09	0.91	13,086
దిగువ మానేరు	24.04	22.75	1.29	(ఎస్సారెస్పీ ఆయకట్టు)
మొత్తం	205.64	153.59	50.05	17,18,086

(నోట్: కేవలం ఈ ప్రాజెక్టుల కిందనే దాదాపు 25శాతం ఆయకట్టుకు నీటి లోటు ఉండగా, దానిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా స్థిరీకరిస్తున్నారు.)



కాళేశ్వరం ద్వారా వివిధ ప్రాజెక్టుల్లో స్థిరీకరించిన ఆయకట్టు..

ప్రాజెక్టు	ఆయకట్టు (ఎకరాల్లో)
శ్రీరాంసాగర్ 1అండ్ 2	6,10,000
ఎస్సారెస్పీ వరద కాలువ	1,00,000
ఎల్లంపల్లి ప్రాజెక్టు	1,51,000
నిజాంసాగర్	2,31,000
శ్రీరాజరాజేశ్వర జలాశయం	1,10,000
అనంతగిరి, రంగనాయకసాగర్, కొండపోచమ్మ ద్వారా ..	
817 చెరువులను నింపడం ద్వారా	2.30లక్షల ఎకరాలు
66 చెక్‌డ్యామ్‌లను నింపడం ద్వారా	20,576 ఎకరాలు

(నోట్: వాస్తవంగా ఇదంతా కొత్త ఆయకట్టు కిందనే పరిగణించాల్సి ఉంటుంది. గతంలో ఇవి పేరుకే ఆయకట్టు. సాగునీరు ఇచ్చిన దాఖలాల్లేవు)



తాగునీటికి శాశ్వత భరోసా

కాళేశ్వరం ప్రాజెక్టు పథకం ద్వారా మిషన్ భగీరథతో తాగునీటికి శాశ్వత భరోసా లభించింది. ప్రాజెక్టులో భాగంగా 30టీఎంసీలను హైదరాబాద్ తాగునీటికి, 10టీఎంసీలను ఎన్‌రూట్ గ్రామాల తాగునీటికి కేటాయించారు. హైదరాబాద్‌కు తాగునీటి కరువన్నదే లేని పరిస్థితి కాళేశ్వరం ద్వారా సాధ్యమైంది. నిజాం రాజు నిర్మించిన హుస్సేన్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలే తప్ప 60 ఏండ్ల ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ తాగునీటికే అంకితం చేస్తూ నిర్మించిన ఏ ఒక్క జలాశయము లేదు. తొలుత సింగూరు నుంచి, అది చాలకపోవడంతో కృష్ణా నుంచి, తుదకు గోదావరి నుంచి జలాల తరలింపు చేపట్టారు. అయినప్పటికీ భాగ్యనగరవాసుల దాహార్తిని తీర్చలేని దుస్థితి. కారణం ఉమ్మడి పాలకుల అనుసరించిన విధానలోపం. అయితే, హైదరాబాద్‌కు శాశ్వత భరోసాను కల్పించింది కాళేశ్వరం. దీని ద్వారా హైదరాబాద్ చెంతనే నగర జనాభా నీటి అవసరాల కోసం 65టీఎంసీలు స్టోరేజీ అందుబాటులోకి వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 15టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన కొండపోచమ్మ రిజర్వాయర్, 50 టీఎంసీల సామర్థ్యంగల మల్లన్నసాగర్ ఇందులో భాగమే.



దేశంలోని పలు మెట్రో నగరాల్లో తాగునీటి డిమాండ్.. సరఫరా.. లోటు ఇలా..(ఎంజీడీల్లో)

నగరం	డిమాండ్	సరఫరా	లోటు
ఢిల్లీ	1150	950	200
ముంబయి	777.59	637.91	139.68
చెన్నై	505	345	160
బెంగళూరు	475	383	92
హైదరాబాద్	460	468	+8



నేను మీ కాళేశ్వర గోదావరిని..

మొదటిపేజీ తరువాయి...

సురగంగ కన్నా వేగంగా వస్తున్న ఈ గంగను కండ్లకు అద్దుకున్న పాపాన పోలేదు. నాలుగు రోజుల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే.. మళ్లీ నా దారి పిల్ల కాల్వ కన్నా చిన్నగా మారి వెక్కిరించేది!

ఉమ్మడి రాష్ట్రంలో మీరెన్ని వెతలు అనుభవించారో.. నేనన్ని కష్టాలు మోసుకెళ్లాను. మీ గట్టుమీద పడ్డ ప్రతి చినుకునూ ఒడిసిపట్టి.. వడ్డీ సహా మీకిద్దామని ఎంతగా పరితపించేదాన్నో! ఆ అవకాశమే లేకుండా చేశారు. ఎవరో కాటన్ దొర. మన తెలుగువాడు కాదు. ఆ మాటకొస్తే మన భారతీయుడే కాదు! అయినా, అనంత జలరాశి అఖాతంలోకి వెళ్లిపోతే.. రైతుల బతుకులు ఆగమైతయని భావించాడు. దశాబ్దాల కిందటే నాకు కట్ట కట్టి.. కోనసీమను ఆవిష్కరించాడు. నన్ను నమ్ముకున్నవాళ్ల బతుకులు ఎంతగా మారిపోయాయో.. మీకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీ గుండెల నిండుగా పారుతున్నా.. మీ ఆకలి తీర్చలేకపోయినందుకు నా కడుపు తరుక్కుపోయి నురగలు కక్కేదాన్ని.

> నా ఆక్రందన అర్థం చేసుకున్న మొదటి నాయకుడు మన కేసీఆరే! ఉద్యమ సమయంలో ఎన్నేసి సార్లు.. ఎన్నేసి రూపాయి బిల్లలు నా ఒడిలో వేసి దండం పెట్టుకునేవాడో! ఆ సమయంలో 'తల్లీ! రాష్ట్రం అచ్చినాంక.. నీ నీళ్లతో తెలంగాణ అంతా పునీతం చేస్తా' అని తన మనసులోనే అనుకునేవాడు. ఆ మాటలు నా జలకింకిణుల హోరుకు కొత్త ఉత్సాహాన్నిచ్చేవి. 'నీళ్లు.. నిధులు.. నియామకాలు..' ఎజెండాగా ఎత్తిన ఉద్యమ జెండాను ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా పక్కనపెట్టలేదు. రాష్ట్రాన్నంతా కదిలించి అనుకున్న తెలంగాణ సాధించాడు. ఈ ఉద్యమబాటలోనే తెలంగాణలోనూ ఘనంగా పుష్కరాలు జరిగేలా చేసి.. కాగల కార్యానికి నాంది పలికాడు కేసీఆర్.

ఆ రోజు నాకు బాగా గుర్తు. పోరుబాటలో పుష్కరాల సందర్భంగా ధర్మపురికి వచ్చాడు కేసీఆర్. నా ఒడ్డున వెలిసిన లక్ష్మీనరసింహుడికి దండం పెట్టుకున్నాడు. వచ్చే పుష్కరాలు తెలంగాణ రాష్ట్రంలో జరిగేలా ఆశీర్వదించాలని నర్సన్నను కోరుకున్నాడు. ఆయన సంకల్ప బలమో, ఆ నృసింహుడి ఆశీఃఫలితమో.. అన్నట్టుగానే నా తర్వాతి పుష్కర సంబురం మన తెలంగాణలో ఘనంగా జరిగాయి. ఆ ముచ్చటలోంచి తేరుకోకముందే.. నా నడకకు కొత్త బాట చూపించడానికి కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాడు. నేనే వేగం అంటే.. నాకన్నా వడివడిగా ప్రాజెక్టును మూడున్నరేండ్ల వ్యవధిలో పూర్తి చేసి 'ఔరా!' అనిపించుకున్నాడు. ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతుంటే నాకెంత సంతోషమనిపించేదో! అంచెలంచెలుగా నన్ను ఎత్తిపోసి.. మా కొమురెల్లి మల్లన్నతో కబుర్లు చెప్పుకొనేలా చేశాడు. కొండపోచమ్మతో దోస్తీ పెంచాడు. ఎల్లంపల్లికి జలకళ తీసుకొచ్చాడు. వట్టిపోయిన శ్రీరాంసాగర్‌కు జీవం పోశాడు. నా చెల్లి మంజీరా అంటే నాకు ప్రాణం. నేను పుట్టిన్నాటి నుంచి ఎక్కడెక్కడి నుంచో అమృత తుల్యమైన నీటిని మోసుకొచ్చి నాలో కలిపి.. నా రుచిని పెంచేది. అలాంటి మంజీరా నాదాలు మృగ్యమైపోయిన వేళ.. నన్ను నా చెల్లికి ఉపనదిని చేసి, తన రుణం తీర్చుకునే అవకాశం కల్పించాడు కేసీఆర్. బరాజ్‌లు, జలాశయాలు, కాల్వలతో భారతావనిలోని నదులన్నింటిలో నన్ను మిన్నగా నిలబెట్టిన కేసీఆర్ దార్శనికుడు, ధన్యుడు, మాన్యుడు!

అనంత ప్రవాహంతో తెలంగాణలో ఆనందతాండవం చేస్తున్న నన్ను చూసి కొందరికి ఎందుకో కడుపు రగిలిపోతున్నది. తెలంగాణ సాధించిన ఆ యోధుడిపై అక్కసుతో.. నన్ను బలి తీసుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. ఆరేండ్లుగా మీ వెన్నంటి నడిచిన నన్ను మీకు దూరం చేసేందుకు పాచికలు విసురుతున్నారు. కాళేశ్వరంపై లేనిపోని అభాండాలు వేసి.. ఈ జలభాండాగారాన్ని ఎండపెడుతున్నారు. నేను మీకు ఇద్దామనుకున్న వాటాను.. పూటుగా మరొకరికి ధారాదత్తం చేసేందుకు యత్నిస్తున్నారు. కానీ, ఈ కుట్రలను ఛేదించడం నాకు పెద్ద కష్టమేం కాదు. కాలమే సమాధానం చెబుతుంది. కాళేశ్వరం ఎంత గొప్పదో మళ్లీ రుజువు అవుతుంది. నా ప్రవాహమంత వేగంగా నిజం నిరూపితమవుతుంది. తెలంగాణకు కాళేశ్వరం జీవగర్ర అని నా నీళ్లంత స్వచ్ఛంగా సత్యం వెలుగు చూస్తుంది. కాళేశ్వర గోదావరిగా మీకు నేనిస్తున్న హామీ ఇది! బేసిన్ అంటే ఏంటో, బేసన్ అంటే ఏంటో తెలియని పాలకుల ప్రాపకం ఇంకెంత కాలం చెల్లుబాటు అవుతుంది? నా అనుపానులు తెలిసిన కేసీఆరే మళ్లీ మీ ముఖ్యమంత్రి కావడం ఖాయం. పల్లెపల్లెకూ వచ్చి నేను పల్లవించడం నిశ్చయం.



తెలంగాణ గంగావతరణం

నేడే కాళేశ్వరం వార్షికోత్సవం



మొత్తం ప్రాజెక్టు విస్తీర్ణం **70,000 ఎకరాలు**

ప్రాజెక్టులో దశలు **7 లింకులు, 28 ప్యాకేజీలు**

నిర్మాణ సమయం **36 నెలలు**



వాడిన మట్టి **53 కోట్ల క్యూబిక్ మీటర్లు** (1000 కోట్ల తట్టల మట్టి)

వాడిన ఇసుక **7 లక్షల క్యూబిక్ మీటర్లు**

వాడిన ఉక్కు **7 లక్షల టన్నులు** (100 ఈఫిల్ టవర్లతో సమానం)

పనిచేసిన కూలీలు, కార్మికులు, ఇంజినీర్లు 60 వేల మంది



₹80,000 కోట్లు వ్యయం (సుమారుగా)



కాళేశ్వరం చివరి ఆయకట్టు అయిన సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం బొల్లంపల్లి శివారులో కాళేశ్వరం జలాలతో వరిసాగు

కాళేశ్వర జల ఫలమిది!

- దశాబ్దాల సాగునీటి తిప్పలు మాయం
- సమూలంగా మారిన సాగు ముఖచిత్రం
- 12 జిల్లాల్లో సరికొత్త అధ్యాయం లిఖితం

6.37 లక్షల ఎకరాల్లో పెరిగిన వరి విస్తీర్ణం

- 36,675 ఎకరాల మేర జలవనరుల పెంపు
- 33 శాతానికి పైగా తగ్గిన పడావు భూములు
- సాగునీటి డిమాండ్ 62 టీఎంసీలు పెరుగుదల
- స్పష్టంచేసిన ఇక్రిశాట్ సైంటిస్టుల అధ్యయనం
- అమెరికా, టర్కీ, గ్రీస్ శాస్త్రవేత్తల ఆమోదం





ప్రణయ్ పంజాల



డాక్టర్ మురళీకృష్ణ గుమ్మ



శశి మెసపం

దశాబ్దాలుగా పడావు పడి నెర్రెలు బారిన తెలంగాణ భూములను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! సాగునీటి గోస తీర్చి రైతుల కన్నీళ్లు తుడిచింది కాళేశ్వరం! తెలంగాణకు జీవధారగా మారి రాష్ట్ర వ్యవసాయ రంగ ముఖచిత్రాన్ని మార్చి.. దేశానికే తలమానికంగా నిలిపింది కాళేశ్వరం! కాళేశ్వరం ప్రాజెక్టు సాక్షాత్కరించిన తర్వాత తెలంగాణలో వ్యవసాయం వర్ధిల్లిందని సాక్షాత్తూ ఇక్రిశాట్ సైంటిస్టులు చేసిన అధ్యయనం సైతం తేల్చిచెప్పింది. ఈ ప్రాజెక్టుతో ప్రయోజనం లేదని వాదించేవారికి 'జియో స్పేషియల్ అసెస్మెంట్ ఆఫ్ క్రాపింగ్ ప్యాటర్న్ షిఫ్ట్స్ అండ్ దెయిర్ ఇంపాక్ట్ ఆన్ వాటర్ డిమాండ్ ఇన్ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కమాండ్ ఏరియా, తెలంగాణ' పేరుతో పబ్లిష్ అయిన రీసెర్చ్ పేపర్ చెంపపెట్టులాంటి సమాధానమిచ్చింది. ఇక్రిసాట్ సైంటిస్టులు ప్రణయ్ పంజాల, డాక్టర్ మురళీకృష్ణ గుమ్మ, వరంగల్ నిట్ ప్రొఫెసర్ శశి మెసపం కలిసి కాళేశ్వరం పరిధిలోని 12 జిల్లాలు, 118 మండలాల్లో రీసెర్చ్ చేసి ఈ నివేదికను రూపొందించారు. దీన్ని అమెరికా, టర్కీ గ్రీస్‌కు చెందిన పలువురు శాస్త్రవేత్తలు పరిశీలించి, ఆమోదించారు. ప్రపంచంలోనే అతి పెద్ద, ప్రభావవంతమైన రీసెర్చ్ పబ్లిషర్లలో ఒకటైన 'ఫ్రంటియర్స్ ఇన్ రిమోట్ సెన్సింగ్'లో ఈ నివేదిక ప్రచురితమైంది. - హైదరాబాద్, నమస్తే తెలంగాణ

ఏం అధ్యయనం చేశారంటే!

ఈ అధ్యయనం 12 జిల్లాల పరిధిలో కొనసాగింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టక ముందు 2018-19లో, కట్టిన తర్వాత 2022-23లో సాగు విస్తీర్ణం, పంటల రకాలు, క్రాప్ వాటర్ డిమాండ్, మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై ఇక్రిసాట్ సైంటిస్టులు అధ్యయనం చేశారు.

ఎక్కడెక్కడ చేశారంటే!

జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, మల్కాజిగిరి, నల్లగొండ, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలో అధ్యయనం కొనసాగించారు. 2023 మార్చిలో 594 చోట్ల నుంచి నమూనాలను సేకరించారు. గూగుల్ ఎర్త్ ఇమేజినరీ ఐ క్రాప్స్ మొబైల్ అప్లికేషన్ ద్వారా మ్యాప్‌లు సేకరించి విశ్లేషించారు. సమాచారం నిజమో? కాదో? నిర్ధారించుకునేందుకు 402 చోట్ల నుంచి క్షేత్రస్థాయిలో సేకరించిన డాటాతో సరిపోల్చారు.

ఎలా చేశారంటే!

రీసోర్స్‌శాట్, కార్టోశాట్, సెంటినెట్-2, ల్యాండ్‌శాట్, మోడీస్ తదితర శాటిలైట్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా పంటల సాగు, విస్తీర్ణం, భూమి వినియోగం వంటి వివరాల మ్యాప్‌లను సేకరించారు. వీటిని రాండమ్ ఫారెస్ట్ (ఆర్ఎఫ్), సపోర్ట్ వెక్టార్ మెషీన్స్ (ఎస్‌వీఎం), ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్ (ఎన్ఎన్) వంటి మెషీన్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా విశ్లేషించారు. వీటికి అదనంగా స్పెక్ట్రల్ మిక్సర్ మోడల్స్, యాక్సెస్ ల్యాండ్ యూజ్ అండ్ ల్యాండ్ కవర్ (ఎల్‌యూఎల్‌సీ) వంటి అధ్యయనాలను పరిగణనలోకి తీసుకున్నారు.

ఏం తేల్చారంటే!

తెలంగాణలోని వ్యవసాయ రంగంపై కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అద్భుత ప్రభావాన్ని చూపిందని తేల్చారు. ప్రాజెక్టు కట్టి గోదావరి జలాలను మళ్లించడం ద్వారా రాష్ట్ర సాగునీటి, వ్యవసాయ రంగాల రూపురేఖలే మారిపోయాయని స్పష్టంచేశారు.

కాళేశ్వర ఫలితాలకు ప్రతిబింబం

'కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా దాని పరిధిలోని మండలాల్లో భూ వినియోగం, వ్యవసాయ విధానాల్లో వచ్చిన గణనీయ మార్పును ఈ అధ్యయన ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. ముఖ్యంగా నాలుగేండ్లలోనే వరిసాగు విస్తీర్ణం 82.1 శాతం పెరగ్గా, వర్షాధారంగా పండించే మొక్కజొన్న, చిరుధాన్యాల నుంచి రైతులు వరి వైపు మళ్లారు. ఇది కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెరిగిన సాగునీటి లభ్యత, సరఫరా వ్యవస్థల మెరుగుదలను నిర్ధారిస్తున్నది. పడావు భూముల విస్తీర్ణం నాలుగేండ్లలో 30.3 శాతం తగ్గింది. ఇది నీటి లభ్యత పెరుగుదల, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నది. జిల్లాలవారీగా పరిశీలించినప్పుడు మెదక్ అత్యధికంగా లబ్ధిపొందగా, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలు ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి' అని నివేదిక స్పష్టం చేసింది.

82.1 శాతం పెరిగిన వరిసాగు

2018-19, 2022-23 మధ్య పోల్చినప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని 118 మండలాల్లో వ్యవసాయ విధానం సమూలంగా మారినట్టు నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా ఆయా మండలాల్లో వరి సాగు 82.1 శాతం పెరిగినట్టు తెలిపింది. 2018-19లో 3,13,929 హెక్టార్లలో వరి సాగుచేయగా, 2022-23 నాటికి 5,71,632 హెక్టార్లకు పెరిగినట్టు పేర్కొన్నది. మెదక్ జిల్లాలో వరిసాగు ఊహించని స్థాయిలో పెరిగిందని నివేదిక వెల్లడించింది. నాలుగేండ్లలో వరి సాగు విస్తీర్ణం 219 శాతం పెరిగినట్టు పేర్కొన్నది. రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో 75 శాతం నుంచి 134 శాతం వరకు వరిసాగు విస్తీర్ణం పెరిగినట్టు తెలిపింది. నగరీకరణ కారణంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వరిసాగు తగ్గినట్టు వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీటి లభ్యత పెరిగిందనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని వ్యవసాయ రంగ నిపుణులు స్పష్టంచేస్తున్నారు. 6.37 లక్షల ఎకరాల్లో వరిసాగు పెరగడాన్ని బట్టి కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా సాగునీటి లభ్యత పెరిగినట్టేనని తేల్చిచెప్తున్నారు.

పెరిగిన జలవనరులు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తర్వాత రిజర్వాయర్లు, చెరువులు, కాలువలు వంటి జలవనరుల విస్తీర్ణం కూడా పెరిగినట్టు అధ్యయన నివేదిక తెలిపింది. 2018-19లో జలవనరుల విస్తీర్ణం 81,533 హెక్టార్లు ఉండగా, 96,375 హెక్టార్లకు పెరిగినట్టు తెలిపింది. అంటే.. 14,842 హెక్టార్ల మేర (36,675 ఎకరాలు) జలవనరుల విస్తీర్ణం పెరిగినట్టు స్పష్టం చేసింది. అంటే నాలుగేండ్లలో 18.2 శాతం పెరిగాయి. ప్రాజెక్టులో భాగంగా కట్టిన రిజర్వాయర్లు, కాలువలు, అనుబంధంగా పునరుద్ధరించిన చెరువుల ఫలితంగానే జలవనరుల విస్తీర్ణం పెరిగినట్టు నిపుణులు చెప్తున్నారు.

భారీగా పెరిగిన నీటి డిమాండ్

కాళేశ్వరం ప్రాజెక్టు కింద 'క్రాప్‌వాటర్ రిక్వైర్‌మెంట్' (సీడబ్ల్యూఆర్) నాలుగేండ్లలో గణనీయంగా పెరిగినట్టు అధ్యయనం తెలిపింది. ప్రాజెక్టు పరిధిలో 234 శాతం సీడబ్ల్యూఆర్ పెరిగినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అధ్యయనం చేసిన జిల్లాల్లో 2018-19లో 113.75 టీఎంసీల రిక్వైర్‌మెంట్ ఉండగా, 2022-23 నాటికి 175.62 టీఎంసీలకు పెరిగినట్టు వెల్లడించింది. మెదక్ జిల్లాలో గతంలో 6.51 టీఎంసీల వాటర్ రిక్వైర్‌మెంట్ ఉండగా నాలుగేండ్లలోనే ఏకంగా 21.75 టీఎంసీలకు పెరిగినట్టు తేల్చింది.

జిల్లాల వారీగా పెరిగిన వరిసాగు విస్తీర్ణం

జిల్లా	సాగువిస్తీర్ణం (హెక్టార్లలో)		మార్పు
	2018-19	2022-23	
జగిత్యాల	9,625	13,553	40.8%
కామారెడ్డి	41,709	73,198	75.5%
కరీంనగర్	25,270	47,610	88.4%
మెదక్	22,555	72,101	219.7%
నల్లగొండ	6,958	14,706	111.3%
నిర్మల్	36,161	42,231	16.8%
నిజామాబాద్	63,443	99,323	56.6%
రాజన్నసిరిసిల్ల	19,300	45,276	134.6%
సంగారెడ్డి	16,564	29,216	76.4%
సిద్దిపేట	43,893	91,799	109.1%
భువనగిరి	47,370	82,846	74.9%
మల్కాజిగిరి	3,822	2,621	-31.4%

కాళేశ్వరంపై నివేదిక ఫలితాలు

1) సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది.
2) వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ధాన్యం ఉత్పత్తి భారీగా పెరిగింది.
3) వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగునీరు సరఫరా చేయగలిగే సామర్థ్యం వచ్చింది.
4) నిరంతర నీటి సరఫరా ఫలితంగా కరువు పరిస్థితులు తొలగిపోయాయి.



కాళేశ్వరంతో నాలుగేండ్లలో పెరిగిన జలవనరుల విస్తీర్ణం **18.2%**

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో పెరిగిన గరిష్ఠ సీడబ్ల్యూఆర్ **234.2 %**

జిల్లాల వారీగా సీడబ్ల్యూఆర్ పెరిగిందిలా..

జిల్లా	క్రాప్‌వాటర్ రిక్వైర్‌మెంట్ (క్యూబిక్ మీటర్లలో)		మార్పు
	2018-19	2022-23	
జగిత్యాల	126,935,522	137,217,299	8.1%
కామారెడ్డి	418,702,588	646,832,239	54.5%
కరీంనగర్	25,396,565	41,756,020	64.4%
మెదక్	184,235,500	615,788,797	234.2%
నల్లగొండ	44,709,161	115,014,455	157.3%
నిజామాబాద్	732,343,715	908,125,046	24.0%
రాజన్నసిరిసిల్ల	172,981,259	379,418,691	119.3%
సంగారెడ్డి	207,285,849	227,538,384	9.8%
సిద్దిపేట	355,496,277	782,524,171	120.1%
యాదాద్రి భువనగిరి	365,033,429	651,140,939	78.4%
మేడ్చల్ మల్కాజిగిరి	32,357,119	22,627,636	-30.1%
నిర్మల్	555,519,927	445,046,074	-19.9%

ఏమిటీ సీడబ్ల్యూఆర్?

సీడబ్ల్యూఆర్‌ను సాంకేతిక పరిభాషలో క్రాప్ వాటర్ రిక్వైర్‌మెంట్‌గా పిలుస్తారు. సాధారణంగా ఒక ప్రాంతంలో నీటి లభ్యత ఎంత ఉందన్న అంశాన్ని ఆధారంగా చేసుకొని పంటలు వేస్తారు. రైతులు వేసే పంటల ఆధారంగా నీరు ఎంత అవసరమవుతుందో శాస్త్రవేత్తలు లెక్కగడుతుంటారు. దీన్నే సీడబ్ల్యూఆర్‌గా పిలుస్తారు. ఏదైనా ప్రాంతంలో సీడబ్ల్యూఆర్ పెరిగినట్లయితే.. ఆ ప్రాంతంలో నీటి లభ్యత, సాగు విస్తీర్ణం పెరిగినట్టే లెక్క.

5.64 లక్షల ఎకరాల పడావు భూమి సాగులోకి..

కాళేశ్వరం పరిధిలో పడావు భూముల విస్తీర్ణం గణనీయంగా తగ్గినట్టు నివేదిక స్పష్టం చేసింది. ఇది ప్రాజెక్టు సాధించిన ముఖ్యమైన విజయాల్లో ఒకటిగా అభివర్ణించింది. 2018-19లో 7,54,954 హెక్టార్ల మేర పడావు భూములు ఉండగా, 2022-23 నాటికి 5,26,559 హెక్టార్లకు తగ్గినట్టు వివరించింది. అంటే.. 2,28,395 హెక్టార్ల మేర పడావు భూములు సాగులోకి వచ్చాయని స్పష్టం చేసింది. నాలుగేండ్లలోనే నిరుపయోగంగా ఉంచిన భూమి 30.3 శాతం తగ్గినట్టు వెల్లడించింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సాగునీరు అందించడంతోపాటు రైతుబంధు, రైతుభరోసా, నాణ్యమైన ఉచిత విద్యుత్తు, విద్యుత్తు రంగ సంస్కరణలు వంటివి రైతుల్లో ధైర్యాన్ని పెంచాయని నిపుణులు స్పష్టంచేస్తున్నారు. ఒకప్పుడు వ్యవసాయాన్ని వదిలి వలసలు వెళ్లిన రైతులు కూడా తిరిగి వచ్చి సాగు మొదలుపెట్టారని, ఫలితంగా పడావు భూములు తగ్గాయని తేల్చిచెప్తున్నారు.

₹ 80 వేల కోట్ల ఖర్చు

24 లక్షల కోట్ల సంపద

కాళేశ్వరం సృష్టించిన ఆస్తి విలువ ఇది

- కాళేశ్వరం నిర్మాణం ఖర్చు సుమారు రూ. 80 వేల కోట్లు
- నిర్మాణం ఖర్చుకన్నా 30 రెట్ల సంపద సృష్టించిన ప్రాజెక్టు
- కాళేశ్వరంతో పెరిగిన భూముల విలువ రూ. 22.5 లక్షల కోట్లు
- ఉత్పత్తి అయిన ధాన్యం విలువ రూ. 1.62 లక్షల కోట్లు
- మత్స్య సంపద విలువ రూ. 13 వేల కోట్లు

కాళేశ్వరం భారం ఎప్పుడో తీరిపోయింది!

హైదరాబాద్, 19 (నమస్తే తెలంగాణ): 'మొరటోనికేం తెలుసు..' సామెత చందంగా కాళేశ్వరం ప్రాజెక్టు విలువ కాంగ్రెస్ సర్కారుకు తెలియడం లేదు. తెలంగాణ జలధార కాళేశ్వరం కుప్పకూలిందంటూ ప్రచారం చేస్తున్నారే తప్ప.. ఈ ప్రాజెక్టు తెలంగాణ ఆర్థిక పురోగతికి ఏ విధంగా దోహద పడిందో అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ ప్రాజెక్టు విలువ తెలియజేసేందుకు మాజీ సీఎం కేసీఆర్ ఒక సందర్భంలో 'ప్రభుత్వం కాళేశ్వరం కోసం చేసిన అప్పు ఎప్పుడో తీరియిపోయింది' అని వ్యాఖ్యానించారు. ఇది ముమ్మాటికీ నిజమేననే అభిప్రాయాన్ని ఆర్థిక, నీటిపారుదల, వ్యవసాయరంగ నిపుణులు కుండబద్దలు కొట్టి చెప్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. ధాన్యం ఉత్పత్తి భారీగా పెరిగింది. దీంతోపాటు భూముల విలువ ఏ స్థాయిలో పెరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రంలో ఏకంగా రూ. 24.25 లక్షల కోట్ల విలువైన సంపదను సృష్టించిందనే అంచనాలున్నాయి. ఇందులో భూముల విలువే రూ. 22.5 లక్షల కోట్లు పెరిగినట్టు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు ధాన్యం ఉత్పత్తి విలువ రూ. 1.62 లక్షల కోట్లు పెరగ్గా, కాళేశ్వరం నీళ్లతో పెరిగిన మత్స్య సంపద విలువ రూ. 13,195 కోట్లు. ఈ విధంగా రాష్ట్రంలో ఏ రంగమైనా సరే కాళేశ్వరానికి ముందు, కాళేశ్వరం తర్వాత అనేలా అభివృద్ధి చెందింది.

> 2014-18 వరకు రూ. 14,100 కోట్ల విలువైన చేపలు ఉత్పత్తి కాగా 2019-2023 వరకు రూ. 27,295 కోట్ల విలువైన సంపద ఉత్పత్తి అయింది. అంటే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందుతో పోల్చితే నిర్మాణం తర్వాత రూ. 13,195 కోట్ల విలువైన సంపద పెరిగింది.

ఇక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందు రాష్ట్రంలో వ్యవసాయరంగ దుస్థితి వర్ణనాతీతం. తిండి గింజలకు కూడా కష్టంగా ఉండేది. అలాంటిది కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తెలంగాణ వ్యవసాయరంగం దశ, దిశ పూర్తిగా మారిపోయింది. ఆకలి నుంచి దేశానికి అన్నంపెట్టే స్థాయికి చేరింది. ఇందుకు వరి సాగు, ధాన్యం ఉత్పత్తి వివరాలే నిదర్శనం. 2014 నుంచి 2018 వరకు ఐదేండ్లలో రాష్ట్రంలో 202 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, 407 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే ఉత్పత్తి అయింది. దీని విలువ రూ. 63,899 కోట్లు. ఇక 2019 జూన్ 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమైంది. ఇక ధాన్యం ఉత్పత్తి అంచనాలకు మించి పెరిగింది. 2019 నుంచి 2023 వరకు 523 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 1127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది. దీని విలువ ఏకంగా రూ. 2.26 లక్షల కోట్లకు పెరిగింది. అంటే 2014-18 వరకు నాలుగేండ్లలో రూ. 63,899 కోట్ల ధాన్యం ఉత్పత్తి కాగా, కాళేశ్వరం అందుబాటులోకి వచ్చిన తర్వాత 2019-23 వరకు నాలుగేండ్లలో రూ. 2,26,056 కోట్ల విలువైన ధాన్యం ఉత్పత్తి అయింది. ఈ లెక్కన తెలంగాణ ప్రాజెక్టు నిర్మాణానికి ముందుతో పోల్చితే ప్రాజెక్టు నిర్మాణం తర్వాత రూ. 1,62,157 కోట్ల విలువైన ధాన్యం ఉత్పత్తి కావడం గమనార్హం. ఇది కాళేశ్వరం సృష్టించిన సంపదే కదా.

> రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో ఎకరం భూమి విలువ సగటున రూ. 5 లక్షలు పలికేది. ప్రస్తుతం ఇది రూ. 20 లక్షలకు పైమాటే. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో సాగునీటి కొరత తీరింది. ఈ నేపథ్యంలో భూముల ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 150 లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నట్టు ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. ఈ లెక్కన నాడు 150 లక్షల ఎకరాల విలువ రూ. 7.5 లక్షల కోట్లు. ఇక ఇప్పుడు ఇది రూ. 30 లక్షల కోట్లకు పెరిగింది. అంటే అనతి కాలంలోనే భూముల విలువ రూ. 22.5 లక్షల కోట్లు పెరగడం గమనార్హం.

ఒకప్పుడు మంచినీటి చేపల ఉత్పత్తికి ఆంధ్రప్రదేశ్ కేరాఫ్‌గా ఉండేది. కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మత్స్య సంపద ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులన్నీ జలసిరిని సంతరించుకున్నాయి. దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో భాగంగా నీటి వనరుల్లో చేపపిల్లల్ని విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో మత్స్య సంపద గణనీయంగా పెరిగింది. 2014-18 వరకు రూ. 14,100 కోట్ల విలువైన చేపలు ఉత్పత్తి కాగా 2019-2023 వరకు రూ. 27,295 కోట్ల విలువైన సంపద ఉత్పత్తి అయింది. అంటే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందుతో పోల్చితే నిర్మాణం తర్వాత రూ. 13,195 కోట్ల విలువైన సంపద పెరిగింది. ఇది కాళేశ్వరం ప్రాజెక్టు పెంచిన సంపదే కదా.

> 2014-18 వరకు నాలుగేండ్లలో రూ. 63,899 కోట్ల ధాన్యం ఉత్పత్తి కాగా, కాళేశ్వరం అందుబాటులోకి వచ్చిన తర్వాత 2019-23 వరకు నాలుగేండ్లలో రూ. 2,26,056 కోట్ల విలువైన ధాన్యం ఉత్పత్తి అయింది. ఈ లెక్కన తెలంగాణ ప్రాజెక్టు నిర్మాణానికి ముందుతో పోల్చితే ప్రాజెక్టు నిర్మాణం తర్వాత రూ. 1,62,157 కోట్ల విలువైన ధాన్యం ఉత్పత్తి కావడం గమనార్హం.

